


సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక

మీలో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
99493 60937,
9100900931

ప్రచురణ: హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 21 ఎడిటర్ : పాలగోని రాజేష్ సోమవారం 17 -03-2025 పేజీలు : 8 వెల : 4-00

# ప్రజల రక్తం తాగినోడెవ్వడూ
# తెలంగాణకు జాతిపిత కారు.

- లక్ష కోట్లు దోచుకున్నోడు.. టీవీ, పేపర్లు పెట్టినోడు..
- ప్రజల రక్తం తాగినోడు జాతిపిత ఎట్లయితడు?
- మహాత్ముడికి.. మందు లేనిదే లేవని కేసీఆర్‌కు పోలికా?
- తెలంగాణ జాతిపిత.. కొండా లక్ష్మణ్ బాపూజీ, జయశంకర్
- పదేళ్లలో కేసీఆర్ రూ.8.29 లక్షల కోట్ల అప్పులు చేస్తే..
- 15 నెలల్లో రూ.1.53 లక్షల కోట్ల అసలు, మిత్తి కట్టాం
- కాంగ్రెస్ ప్రాజెక్టులపై దమ్ముంటే కేసీఆర్ చర్చకు రావాలి- బీఆర్ఎస్ నిర్మించింది కాళేశ్వరం కాదు.. కూలేశ్వరం
- సభకు రానోనికి విపక్ష హెూదా.. 55 లక్షల జీతమెందుకు?
- క్యాప్సికంతో కోట్లు సంపాదించే విద్య ప్రజలకూ చెప్పాలి
- స్టేషన్ ఘన్‌పూర్ బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, **సూర్య టుడే**
: అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే రికార్డుస్థాయిలో రూ. 1.53 లక్షల కోట్లు అప్పులు చేసి, తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టిన సీఎం రేవంత్‌రెడ్డి.. ఇకపై తాను అప్పులు చేయదలుచుకోలేదని స్టేషన్ ఘన్‌పూర్ సభ సాక్షిగా స్పష్టంచేశారు. అప్పుచేసి తినే పప్పు కూడు, అప్పు ఎప్పటికైనా రాష్ట్రానికి ముప్పేనని తాను స్పష్టంగా నిర్ణయించుకున్నట్టు వివరిం చారు. ఇకపై అప్పులు చేయబోనని, రాష్ట్ర ఆదాయం పెంచి, పేదలకు పంచుతానని పేర్కొన్నారు. అందరూ సహకరించాలని కోరారు.

రాష్ట్రంలోని అర్హులైన రైతులందరికీ రూ. 2 లక్షల రుణమాఫీ చేయలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అంగీకరించారు. గత ప్రభుత్వం అప్పులు చేయడం మూలంగా 15 నెలల పాలనలో రూ. 1.53 లక్షల కోట్లు అసలు, మిత్తి చెల్లిం చామని ఆరోపించారు. ఆ మొత్తం నిధులు ఉంటే అర్హులైన 30 లక్షల మందికి రూ. 5 లక్షల చొప్పున ఇచ్చి ఇండ్లను కట్టించేవాడినని స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఆదివారం జరిగిన బహిరంగ సభలో సీఎం పేర్కొన్నారు. 75 లక్షల మంది రైతులకు రూ. 2 లక్షలలోపు రుణమాఫీ చేసేవా డినని చెప్పారు. తాజా అసెంబ్లీ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగంలో, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాటల్లోనూ రూ. 2 లక్షల రుణమాఫీ పూర్తయిందని స్పష్టం చేసిన విషయం విదితమే.

**ఆర్థిక నిపుణుల విస్మయం**

సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆర్థిక నిపుణులు, రాజకీయ విశ్లేషకులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఎఫ్ఆర్‌బీఎం పరిమితికి



మించి నెలకు రూ. 10 వేల కోట్ల చొప్పున, ఈ 15 నెలల్లో రూ. 1.53 లక్షల కోట్లు అప్పులు చేయడమే కాకుండా నీతులు వల్లించడం ఏమిటని చెప్తున్నారు. ఎన్నికలకు ముందు అప్పులపై నానా యాగీ చేసి, నేడు అప్పుల కోసం వెంపర్లాడంపై విమర్శలు చేస్తున్నారు. అంతే కాకుండా కాంగ్రెస్ హయాంలో తీసుకొచ్చిన అప్పులన్నీ అసలు, మిత్తిలకే కట్టామని అబద్ధాలు చెప్పడంపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

# ప్రగతి సభలో
# సీఎంకు నిరసనసెగ..

- సాంస్కృతిక సారథి ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్
- ఫ్లెక్సీ చింపేసిన పోలీసులు
- స్టేషన్ ఘన్‌పూర్‌లో సభలో కడియంకు రేవంత్ మద్దతు
- కాంగ్రెస్ ఇన్‌చార్జి గైర్హాజరు
- సీఎం సభలో చిన్న పిల్లలతో ర్యాప్ సాంగ్‌కు డ్యాన్సులు



వరంగల్, **సూర్య టుడే**
జనగామ చౌరస్తా: 'ప్రజాపాలన %-% ప్రగతి బాట' పేరిట జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నిరసన సెగ తలిగింది. మహిళా కళాకారులు తమ డిమాండ్ల సాధన కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతుండగా ఫ్లెక్సీ ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం సాంస్కృతిక సారథిలో తమకు ఉద్యోగాలు ఇవ్వాలని గుర్తుచేశారు. ఆ ఫ్లెక్సీని చూసిన రేవంత్‌రెడ్డి అసహనానికి గురయ్యారు. ఫ్లెక్సీని చూశానని, ఇక దించాలని ఆదేశించారు. కళాకారులు కూర్చునేలోపు ఒక్కసారిగా పదుల సంఖ్యలో పోలీసులు వారిని చుట్టుముట్టారు. దీంతో సభలో ఒకసారిగా గందరగోళం నెలకొన్నది. మహిళా కళాకారుల ఫోన్లు, ఫ్లెక్సీని పోలీసులు గుంజుకున్నారు. వారిని ఈడ్చు కుంటూ సభ నుంచి బయటికి తీసుకువెళ్లారు. కొందరు చంటి బిడ్డలతో రాగా.. ముఖ్యమంత్రి మెప్పు కోసం పోలీసులు వారితోనూ దురుసుగా ప్రవర్తించారు.

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను గుర్తుచేసేందుకు ప్రయత్నిస్తే అమానుషంగా ప్రవర్తించారని కళాకారులు వాపోయారు. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం తమకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# అన్నిరంగాల్లో అభివృద్ధే ధ్యేయం

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



తుంగతుర్తి, **సూర్య టుడే** జిల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నానని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసినందుకు ముఖ్యమంత్రికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతగా ఆదివారం తుంగతుర్తిలో ఎమ్మెల్యే మందుల సామేలు అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, అదేవిధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై అసెంబ్లీలో త్వరలో చట్టం తేనుందన్నా రు. ఎస్సీ రిజర్వేషన్లు పెంచాలనే డిమాండ్ ఉందని, 2026 జనాభా లెక్క ల ప్రకారం ఎస్సీలకు రిజర్వేషన్లు పెంచుతామన్నారు. రాష్ట్రంలో అర్హులై న ప్రతి ఒక్కరికీ తెల్లరేషన్ కార్డు అందజేస్తామని, అదేవిధంగా త్వరలో సన్నబియ్యం పంపిణీ చేస్తామన్నారు. బీసీ కులగణనపై కొన్ని ప్రతిపక్షాలు అపోహలు సృష్టిస్తున్నాయని, 1.03 లక్షల మంది ఉద్యోగులు, 76 వేల డేటా ఎంట్రీ ఆపరేటర్లతో రూ. 160కోట్ల వ్యయంతో సామాజిక సర్వే నిర్వహించి కులగణన చేశామన్నారు. ఇది శాస్త్రీయంగా ఖచ్చి తంగా నిర్వహించబడిందని, తప్పుదోవ పట్టించే ప్రచారం నమ్మవద్దన్నారు. తుంగ తుర్తి నియోజకవర్గం తన స్వస్థలమని నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానన్నారు. ఎస్సారెస్పీ, దేవాదుల ప్రాజెక్టుల ద్వారా సాగునీరు అందిస్తామన్నారు.

# పాకిస్థాన్‌తో శాంతిని నెలకొల్పడానికి
# భారత్ ప్రయత్నం

- పాక్‌తో సంబంధాలపై మోదీ
- ఆర్ఎస్ఎస్ నుంచి నేను జీవిత విలువలు నేర్చుకున్నా
- తప్పుడు కథనాలతో గోద్రా కేసులో ఇరికించాలనుకున్నారు
- లెక్స్ ఫ్రిడ్‌మ్యాన్‌తో పాడ్‌కాస్ట్‌లో కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ, **సూర్య టుడే**పాకిస్థాన్‌తో శాంతిని నెలకొల్పడానికి భారత్ ప్రయత్నం చేసినప్పుడల్లా శత్రుత్వం, ద్రోహమే ఎదురైందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. అమెరికాకు చెందిన లెక్స్ ఫ్రిడ్‌మ్యాన్‌తో జరిగిన పాడ్‌కాస్ట్‌లో ఆయన మాట్లాడుతూ ఇరుదేశాల మధ్య శాంతి నెలకొనాలన్న ఆశతోనే తొలిసారిగా 2014లో తన ప్రమాణ స్వీకారోత్సవానికి అప్పటి ప్రధాని నవాజ్ షరీఫ్‌ను ఆహ్వానించినట్టు ఆయన చెప్పారు. ఆ దేశంలో జరుగుతున్న ఉగ్రవాద కార్యకలాపాలు, అశాంతి పరిస్థితులకు ఎంతోమంది అమాయకులు సమిధలవుతున్నారన్నారు.వాటితో ఆ దేశ ప్రజలు కూడా విసుగు చెందారన్నారు. శాంతి, సామరస్యాలే తమ విదేశాంగ విధానమని ఇప్పటికే పలు అంతర్జాతీయ వేదికలలో భారత్ తన వైఖరి స్పష్టం చేసిందని ప్రధాని మోదీ తెలిపారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు మెరుగుపర్చుకునే బాధ్యత పాక్‌పైనే ఉందని అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు, తనకు మధ్య పరస్పర విశ్వాసం ఉందని, అన్నింటికంటే జాతీయ ప్రయోజనాలే ముఖ్యమని తాము భావిస్తామని, అదే తమను బాగా కనెక్ట్ చేసిందని చెప్పారు.

**తప్పుడు కథనాలతో ఇరికించాలనుకున్నారు**

2002లో గుజరాత్‌లో గోద్రా అల్లర్ల అనంతరం అప్పట్లో కేంద్రంలో ఉన్న ప్రత్యర్థి పార్టీలు తప్పుడు కథనాల ద్వారా తనను శిక్షించాలని ప్రయత్నించాయని, కానీ కోర్టులు తనకు విముక్తి కల్పించాయని అన్నారు. ఆర్ఎస్ఎస్ నుంచి జీవిత విలువలు నేర్చుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. ఇంత పవిత్రమైన సంస్థలో తానూ భాగస్వామి అయినందుకు అదృష్టవంతుడినని అన్నారు. ఇప్పుడు ప్రపంచంలో విస్తృతంగా ప్రచారం పొందుతున్న కృత్రిమ మేధ సాంకేతికత గురించి ప్రధాని మోదీ ప్రస్తావిస్తూ ఇది చాలా శక్తివంతమైనదని అన్నారు. అయితే అది మానవ మేధస్సు ఊహల లోతుకు ఎప్పటికీ సరిపోలకపోవచ్చునని అన్నారు

**యుద్ధంతో పరిష్కారం రాదు**

ప్రస్తుత రష్యా-ఉక్రెయిన్ సంక్షోభానికి యుద్ధం ద్వారా ఎన్నడూ పరిష్కారం లభించదని, ఇరు వర్గాలు చర్చలకు కూర్చున్నప్పుడు అది సమసిపోతుందని అన్నారు. తనకు రెండు దేశాల అధ్యక్షులతో మంచి సంబంధాలు ఉన్నాయన్నారు. చైనా దేశంతో మనకు ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ చర్చలకే తాను ప్రాధాన్యం ఇస్తానని చెప్పారు. ఇరు దేశాలు ఆరోగ్యకరమైన పోటీతత్వంతో ముందుకు సాగాలని కోరుకుంటున్నానని ప్రధాన మోదీ ఆకాంక్షించారు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
సోమవారం 17 మార్చి 2025

# రోడ్లు బాగుంటేనే అభివృద్ధి సాధ్యం

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**


**కొత్తూరు రైల్వే క్రాసింగ్ నుండి కుమ్మరి గూడ జంక్షన్ బీటి రోడ్డు పనులు ప్రారంభం**






కొత్తూరు, సూర్య టుడే (మార్చి 16)బీ రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు జండాగూడెం సుదర్శన్ గౌడ్, కొత్తూరు మండల అధ్యక్షుడు గొంగళ్ళ హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో హెచ్ఆర్డీసీఎల్ ద్వారా మంజూరైన కొత్తూరు రైల్వే క్రాసింగ్ నుండి కుమ్మరి గూడ జంక్షన్ వరకు 32 కోట్ల వ్యయం తో నిర్మించే 2.60 %ఖవీ% బిటి రోడ్డు పనులను, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..
. గ్రామీణ రోడ్లు బాగుంటేనే అభివృద్ధి సాధ్యం ✓దుతుంది. గత ప్రభుత్వ నిరంకుశ పాలనకు ఈ రోడ్డు నిదర్శనం అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేణుగోపాల్ గౌడ్, మాజీ సర్పంచ్ జగన్, మాజీ ఎంపీటీసీ ఇందూరి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివకుమార్ గౌడ్, మహేష్ గౌడ్, బాల్ రెడ్డి, చంద్రయ్య గౌడ్, విజయపాల్ రెడ్డి, చిలకమరి నరసింహ,హాసన్, విక్రమ్, పాశం కృష్ణ,గోవింద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నందిగామ అయ్యప్ప దేవాలయానికి విరాళం అందజేసిన తుమ్మల జగన్ యాదవ్



షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (మార్చి 16)షాద్ నగర్ నియోజకవర్గం లోని,నందిగామ మండలంలో అయ్యప్ప స్వామి దేవలయ పునర్నిర్మాణానికి ఎం ఎల్ సి నవీన్ రెడ్డి మరియు జిల్లెల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో అంతిరెడ్డిగూడ గ్రామనికి చెందిన తుమ్మల జగన్ యాదవ్ కుటుంబ సభ్యులతో కలసి 111116 /- విరాళం అందజేశారు. అనంతరం తుమ్మల జగన్ యాదవ్ మాట్లాడుతూ.... ఆలయ పునర్నిర్మాణాంలో నాకు అవకాశం ఇచ్చిన అయ్యప్ప స్వామికి రుణపడి ఉంటానని సంతోషంగా ఉందని తెలిపారు. ఆ అయ్యప్ప స్వామి దయతో వారు సుఖ సంతోషలతో ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని స్వామి వారిని కమిటీ సభ్యులు కోరారు .ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బల్ రెడ్డి,దర్శన్ గౌడ్, తుమ్మల నరసింహ యాదవ్,దేపల్లి కుమార్ గౌడ్ ,మేకొండ కుమార్ గౌడ్, చేక్కల ఎలయ్య,గిరి ముదిరాజ్, జంగయ్య,లింగం, చించేటి కృష్ణ,శ్రీకాంత్ ,శ్రీను,నాగరాజు,నిరంజన్ పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం..



తుర్కయంజాల్– సూర్యటుడే:రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను ఆదివారం తుర్కయంజాల్ కూడలిలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ శివ కుమార్ ఆధ్వర్యంలో దహనం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ స్పీకర్ దళితుడు అయినందునే ఉన్నతవర్గాల ఎమ్మెల్యేలు అతని పోడియంపై విరుచుకుపడి అగౌరవం ✓ర్చడం సరికాదన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు.

సభా మర్యాదలు పాటించకుండా స్పీకర్ ఎమ్మెల్యేలను అనుచితంగా మాట్లాడడం సరికాదన్నారు. దళితులకు టిఆర్ఎస్ పార్టీ కి ఎప్పుడైనా చిన్నచూపేనని జగదీశ్వర్ రెడ్డి కి ప్రజలే తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు ఈ కార్యక్రమంలో టిపీసీసీ కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట గోపాల్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ యాదాద్రి భువనగిరి ఇంచార్జ్ కొత్తకుర్మ యశ్వంత్,గుడ్ల అర్జున్,గుండా శ్రీశైలం, భాస్కర్ రావు, గుడ్ల తిరుమలేష్, రవి,సైదులు,భరత్ తదితరులు పాల్గొన్నారు

## పవనానందుల గొంతుక ఇప్పుడెందుకు మూగబోయింది?: భూమన

- కాశీనాయన క్షేత్రం కూల్చివేతపై వైసీపీ ఆందోళన
- పవన్, లోకేశ్ ల మధ్య సమన్వయ లోపం ఉందంటూ భూమన విమర్శలు
- కూల్చివేత వెనుక దుష్టశక్తులు ఎవరో తేల్చాలని డిమాండ్




రాష్ట్రంలో కాశీనాయన క్షేత్రంలో కూల్చివేతల వెనుక ఉన్న దుష్ట శక్తులను వెలికి తీయాలని వైసీపీ అధికార ప్రతినిధి, మాజీ టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. తిరుపతిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ ల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల రాష్ట్రంలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రాలు సమస్యల్లో కూరుకుపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారుకాశీనాయన క్షేత్రాన్ని కూల్చివేయడం అంటే హిందూ ధర్మం గుండెపై బుల్డోజర్లతో దాడి చేయడమేనని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎందుకు స్పందించలేదని ఆయన ప్రశ్నించారు. అటవీ శాఖ పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో పనిచేస్తుండగా, అటవీశాఖ అధికారులే కాశినాయన క్షేత్రంలో కూల్చివేతలు చేపట్టారని వెల్లడించారు. మరి, సనాతన ధర్మ పరిరక్షణ గురించి మాట్లాడే పవనానంద స్వామి వారి గొంతుక ఇప్పుడెందుకు మూగబోయిందని భూమన నిలదీశారు. గతంలో తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనపై స్పందించిన పవన్, ఇప్పుడు కాశినాయన క్షేత్రం విషయంపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.

పైగా, మంత్రి నారా లోకేశ్ క్షమాపణ చెప్పడం, ఆయనే క్షేత్రాన్ని పునర్ నిర్మిస్తానని చెప్పడం వారి మధ్య వైరుధ్యాలకు నిదర్శనమని భూమన అన్నారు. సోషల్ మీడియాలో వీరి మధ్య ఉన్న విభేదాలు బహిరంగ రహస్యమేనని ఆయన గుర్తు చేశారు. గతంలో ఆలయాలను కూల్చిన వారే ఇప్పుడు కాశీనాయన క్షేత్రంపై దాడి చేశారని ఆయన ఆరోపించారు.

టైగర్ జోన్ పరిధిలో ఉందని దేవాదాయ శాఖ మంత్రి చెప్పడం చూస్తుంటే శ్రీశైలం క్షేత్రాన్ని కూడా కూల్చివేస్తారేమోనని అనుమానం కలుగుతోందని భూమన అన్నారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆ క్షేత్రాన్ని అటవీ చట్టాల నుంచి మినహాయించాలని కేంద్రానికి లేఖ రాశారని ఆయన గుర్తు చేశారు.

పవన్ కల్యాణ్ ఆదేశాలు లేకుండానే కాశినాయన క్షేత్రంలో కూల్చివేతలు జరిగాయా? అని ఆయన ప్రశ్నించారు. బీజేపీ కూడా ఈ విషయంపై ఎందుకు స్పందించడం లేదని ఆయన నిలదీశారు.

## కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి

**మహాదేవ్ పూర్ గ్రామంలో గాయపడ్డ బీఆర్ఎస్ కార్యకర్త**



షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (మార్చి 16)
కొందూర్గు మండలంమహాదేవ్ పూర్ గ్రామానికి చెందిన ఎనికెపల్లి రాజ్ కుమార్ గత కొంత కాలంగా కుడి కాలి గాయంతో బాధ పడుతున్నాడు. ఈ విషయం తెలుసున్న ఎమ్మెల్సి నవీన్ రెడ్డి మరియు కొందుర్గు బీఆర్ఎస్ మండల నాయకులతో కలిసి రాజ్ కుమార్ ఇంటికి వెళ్లి అతని ఆరోగ్య పరిస్థిస్తులు తెలుసుకొని ధైర్యంగా ఉండాలి
అని సూచిం చారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి రాజేష్ పటేల్, జడ్పిటిసి తనయుడు రామకృష్ణ, మాదేవ్ పూర్ రవిందర్ రెడ్డి, రాములు, గణేష్, రవీందర్, అనిల్ కుమార్, రాకేష్, సతీష్ తదితరులు పరామర్శించారు.

## 20 ఏళ్ల కిందట తప్పిపోయి

**... ఇన్నాళ్లకు కుటుంబ సభ్యులను కలుసుకున్న వృద్ధుడు**

పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన అప్పారావు అనే వృద్ధుడు 20 ఏళ్ల కిందట తప్పిపోయి, అధికారుల చొరవతో ఇన్నాళ్లకు మళ్లీ తన కుటుంబ సభ్యుల చెంతకు చేరాడు. పార్వతీపురం జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆ వృద్ధుడ్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. అప్పారావు 20 ఏళ్ల కిందట తమిళనాడులో రైల్వే స్టేషన్ లో తప్పిపోయాడు. రైలు దిగిన అప్పారావు, రైలు వెళ్లిపోవడంతో అక్కడే చిక్కుకుపోయాడు. నిరక్షరాస్యుడైన అప్పారావు, ఎటు వెళ్లాలో తెలియక, తమిళనాడులోనే ఓ రైతు వద్ద గొర్రెల కాపరిగా పనిలో చేరాడు. తన కుటుంబ సభ్యులను కలుసుకోవడం అతడి శక్తికి మించిన పనైంది. దాంతో ఆ ఆశలు వదిలేసి, ఆ రైతు వద్ద వెట్టిచాకిరీలో కొనసాగాడు. కాగా, జనవరిలో తమిళనాడులో అధికారులు కూలీల వివరాలు సేకరిస్తుండగా, అప్పారావు వ్యవహారం బయటపడింది. వారు అప్పారావు తప్పిపోయిన విషయాన్ని ఏపీ అధికారులకు తెలియజేశారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్... అప్పారావు విషయాన్ని అతడి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. అప్పారావును తమిళనాడు నుంచి తీసుకువచ్చి కుమార్తె సాయమ్మకు అప్పగించారు. అటు, అప్పారావుతో వెట్టిచాకిరీ చేయించుకున్న రైతు నుంచి తమిళనాడు ప్రభుత్వం రూ.2 లక్షలు వసూలు చేసింది. ఆ మొత్తానికి మరో రూ.30 వేలు కలిపి మొత్తం రూ.2.30 లక్షల చెక్ ను అప్పారావుకు అందజేసింది.

## పల్లెలకు రోడ్లు ఎంతో అవసరం.

**అందే బాబయ్య ,వెంకటేష్ గుప్తా..**





షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (మార్చి 16)
ఫరూక్ నగర్ మండలంమొగిలిగిద్ద గ్రామం లో ఎన్.ఆర్.జి.ఎస్ కేంద్ర నిధుల తో రోడ్లను ఆదివారం భారతీయ జనతా పార్టీ నాయకులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య సీనియర్ నాయకులు వెంకటేష్ గుప్తా రోడ్లను పూజా కార్యక్రమం నిర్వహించి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ... పల్లెలకు రోడ్లు ఎంతో అవసరం అని అన్నారు. గ్రామాల రోడ్లు కు కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర నాయకులు వంశీకృష్ణ మండల అధ్యక్షులు పిట్టల సురేష్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా ఎంపీ అరుణమ్మ గారికి ప్రధాన మంత్రి గారికి ధన్యవాదాలు తెలుపడం జరిగింది ఈకార్యక్రమంలో పోగుల నర్సింలు,అంబటి శివశంకర్, పిల్లి సురేష్ , మైస సురేష్, మాధగారి రాఘవేందర్,మాధగారి మహేష్, మల్లెల ఆనంద్,సార అంజయ్య గ్రామ యువకులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

సాయి సూర్య తెలుగు దిన పత్రిక
సోమవారం 17 మార్చి 2025

# కలియుగ కృష్ణుడు చైతన్య మహా ప్రభు



జహీరాబాద్ సూర్య న్యూస్ మార్చ్ 16
ద్వాపర యుగం లోని శ్రీ కృష్ణుడే కలియుగం లో శ్రీ చైతన్య మహా ప్రభువు గా అవతరించారని కంది ఇస్కాన్ టెంపుల్, అక్షయ పాత్ర బాధ్యులు విభిషణ్ ప్రభు వెల్లడించారు.దేవ దేవుడైన శ్రీ కృష్ణ పరమాత్మ పట్ల ఏ రకమైన భక్తిని కలిగి ఉండాలో చైతన్య మహాప్రభు తన వ్యక్తిగత జీవితం ద్వారా తెలియజేశారని ఆయన సోదాహరణంగా వివరించారు. శ్రీ చైతన్య మహాప్రభు జయంతిని పురస్కరించుకొని స్థానిక హమాలీ కాలనీ లోని పెద్దమ్మ ఆలయం లో నగర్ సంకీర్తన అనంతరం ఏర్పాటు చేసిన సత్సంగ సభలో పాల్గొని ప్రశాంగించారు. క్రీ. శ. 1486 పాల్గుణ బహుళ పౌర్ణమి నాడు పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో జన్మించిన చైతన్య ప్రభు ను పసిడి వర్ణం పోలి ఉండడంతో గౌరంగా ప్రభు గా కీర్తింపబడ్డారని పేర్కొన్నారు. కలియుగంలో చైతన్య ప్రభు ను శ్రీ కృష్ణ అవతారమని చెబుతూ హరే కృష్ణ మంత్ర జపాన్ని జన బాహుళ్యం లోకి తెచ్చి విస్తృత ప్రాచుర్యాన్ని కల్పించారన్నారు. పరమాత్మ స్వరూపుడైన శ్రీ కృష్ణుడు గోపికలలోని భక్తిలో లీనమై పరవశం చెందారని, దీన్ని బట్టి భగవదారాధకుల పట్ల భగవంతుడు అత్యంత సమీపంలో ఉంటాడని పేర్కొన్నారు. ఈ సందర్భంగా భక్తులు తెచ్చిన ప్రసాదాలను నివేదించి వితరణ చేశారు. అంతకు ముందు హమాలీ కాలనీ ప్రధాన వీధులను కలియ తిరుగుతూ కృష్ణ కీర్తనలు ఆలపించారు. సంగీత వాయిద్యాలకు అనుగుణంగా లయ బద్ధంగా నృత్యాలు చేస్తూ భక్తులు ఆనంద పరవశం లో మునిగి తెలారు. ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు కొనసాగిన నగర సంకీర్తన లో పెద్ద ఎత్తున చిన్నారులు, మహిళలు, హరేకృష్ణ మూమెంట్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం లో పేదలకు ఇండ్లు కట్టిస్తాం

## : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (మార్చి 16)
కేశంపెట్ మండల పరిధిలోని పోమాలపల్లి గ్రామంలో ఇండ్లు లేని పేదలకు కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ పేరుమీద ఇండ్లకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ . మాట్లాడుతూ... గత తొమ్మిదేళ్లుగా ఇల్లు లేని పేదలు ఇండ్ల కోసం ఎదురు చూసి ఓ కలగానే మారింది అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుపేదల ఆపద్బాంధవుడు గా పేద వాళ్ళ కష్టం తెలిసి నేడు రాష్ట్రం ఎంత అప్పుల్లో ఉన్న పేదోడి స్వంత ఇంటి కల సహకారం చేసేందుకు కృషి చేస్తున్నారు అని అన్నారు. సొంత ఇల్లు లేని పేదలకు సొంత ఇల్లు కట్టుకునేందుకు నేడు పోమల పల్లి గ్రామంలో 8 ఇండ్ల కు భూమి పూజ నిర్వహించడం జరిగింది. అని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు చురుగ్గా కొనసాగేలా చూడాలని ఎలాంటి పక్షపాతం లేకుండా ప్రతి ఒక్క పేదవాడికి సొంత ఇల్లు నిర్మించుకునేల చూడాలని అధికారులను కోరారు.
ఇండ్లు పూర్తి అయిన తర్వాత ప్రారంభోత్సవ కార్యక్రమంలో కలుస్తామని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవి చంద్ర కుమార్ రెడ్డి,ఎంపీఓ కిష్టయ్య పి ఆర్ ఏ ఈ నర్సింగ్ రావు హౌసింగ్ ఏఈ కరుణాకర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి ధనంజయ్ కేశంపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడా వీరేశం, పోవలపల్లి మాజీ సర్పంచ్ కృష్ణయ్య పోమలపల్లి డిప్యూటీ సర్పంచ్ హనుమ గల రమేష్ మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వర్, మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి, షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబార్ అలీఖాన్ డైరెక్టర్లు కర్ణాకర్, భాస్కర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి, సురేష్ రెడ్డి, చెంది తిరుపతిరెడ్డి పల్లె ఆనంద్, బీసా కరుణాకర్ రెడ్డి, పర్వతాలు, రాములు, నాగేష్, ఆంజనేయులు, మండల మహిళా నాయకురాలు అనసూయ, మంజుల రాజశేఖర్, సంతపూర్ అంజయ్య,పెంటయ్య,గోపాల్,శ్రీనాద ,రాజేష్,సచిన్,శ్రీను, వెంకటేష్ ,నరేష్ ,పురుషోత్తం రెడ్డి ,జితేందర్ రెడ్డి ,కిట్టు, శ్రీను,అశోక్,మల్లేష్, కిషన్ నాయక్ రాజేందర్ రెడ్డి, పాల్గొన్నారు.

# మనియార్పల్లిలో దాహం తీర్చిన మాజీ మంత్రి, రామలింగారెడ్డి. గ్రామస్తులను ఆదుకున్న రాజకుమార్.



జహీరాబాద్ మార్చ్ 16 సూర్య న్యూస్ కోహిర్ మండలం మనియార్పల్లి గ్రామంలో నీ కొత్త కాలనీవాసులు చాలా తీవ్రంగా మంచినీటి సమస్య ఉందని ఐ ఎన్ టి యు సి ఎఫ్ అధ్యక్షులు రాజకుమార్ కోహిర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామలింగారెడ్డి దృష్టికి తీసుకుపోగా ఆయన మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయంపై చంద్రశేఖర్ స్పందించి మనీ యార్ పల్లి గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా గ్రామస్తులను కాపాడారు. తాగునీటి సమస్య తీర్చినందుకు మాజీ మంత్రి చంద్రశేఖర్ కు, కోహిర్ మండల పార్టీ అధ్యక్షులు రామలింగారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# మాదిగలకు న్యాయం చేయడం రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత.

## అబ్రహం మాదిగ




సూర్య న్యూస్ జహీరాబాద్ మార్చ్ 16ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని త్వరగా అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ జహీరాబాద్ తహసీల్దార్ కార్యాలయం ముందు అలిగి శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ జహీరాబాద్ మండల ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో 5వ రోజు జె సుందర్ రాజ్, డి అనిల్ కుమార్ లు దీక్షను పూలమాలలు వేసి ప్రారంభించారు. అబ్రహం మాదిగ ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ... జెడ్పీటీసీ స్థాయి నుండి ముఖ్యమంత్రి వరకు తన ఎదుగుదలకు కారణం మాదిగలే అని అనేక సభల్లో మాట్లాడిన రేవంత్ రెడ్డి నేడు ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకువచ్చి మాదిగలకు న్యాయం చేయడాన్ని తన నైతిక బాధ్యతగా గుర్తించాలని డిమాండ్ చేశారు.మాదిగల వల్ల రేవంత్ రెడ్డికి లాభం జరిగిందే తప్ప రేవంత్ రెడ్డి వల్ల మాదిగలకు ఒరిగింది ఏం లేదు.అయితే ఇప్పటికే ఎస్సీ వర్గీకరణ లేకుండానే 11 వేల టీచర్ పోస్టులను భర్తీ చేసి మాదిగలకు రేవంత్ సర్కార్ అన్యాయం చేసిందని అన్నారు.ఇప్పుడు ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకురాకముందే గ్రూపు -1 గ్రూప్ -2 గ్రూప్ -3 , హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మొదలగు పరీక్షల ఫలితాలు విడుదల చేసి మరొకసారి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేసిందని అన్నారు.మాదిగలకు మాటలు చెప్పి మాలలకు ఉద్యోగాలు దోచిపెడుతుందని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో...దీక్షను విరమింప జేసినవారు కంతి పవన్ కుమార్,ఉల్లాస్ మాదిగ ఎమ్మార్పిఎస్ జహీరాబాద్ ఇంచార్జి, జైరాజ్ ఎమ్మెస్పీ జిల్లా ఉపాధ్యక్షులు, టీంకు మాదిగ ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు,సుకుమార్ మాదిగ, నగేష్, వసంత్, ఏం సుధాకర్, అబ్రహం, ప్రకాష్, మహేందర్, సతీష్, పవన్, ప్రశాంత్, రూబెన్, ఏలీయా, ధనరాజ్, దయానంద్, కె సుధాకర్, దేవదాస్, మాణిక్, సుందర్, అర్ మాణిక్, అరుణ్, సిద్ది రాములు మాదిగలు పాల్గొన్నారు..

# ఇప్పపల్లపల్లి లో అభివృద్ధి పనులు..



కేశంపేట మండలం ఇప్పపల్లపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈ కార్యక్రమంలో కేశంపేట మండలం నాయకులు పాల్గొన్నారు.

# పేదల భూములు గుంజుకోవద్దు

**-మాజీ సర్పంచ్ బండి మీద కృష్ణ డిమాండ్**
**-ప్రభుత్వం భూసేకర ప్రక్రియను వెంటనే నిలిపివేయాలి**
**-ప్రాణాలను అడ్డుపెట్టి.. భూములను కాపాడుకుంటా**



యాచారం సూర్య న్యూస్ ( మార్చి 16):. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ పేరుతో పేదల భూములు గుంజుకుంటే ఊరుకో బోమని మాజీ సర్పంచ్ బండి మీద కృష్ణ తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆదివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. యాచారం మండల పరిధిలో మొండి గౌరెల్లి రెవిన్యూ పరిధిలో సర్వే నెంబర్లు 19, 68, 127 లో ఎక్కువమంది దళిత రైతులే ఉన్నారు. ఈ సర్వే నెంబర్లలో 821 ఎకరాల భూమి ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక పార్కు కోసం భూసేకరణ చేయాలని కొన్ని పత్రికల్లో వార్తలు వచ్చినట్లు తెలిపారు. ఈ భూములను తరతరాలుగా దళితులు భూమిని దున్నుకొని జీవనం సాగిస్తున్నారు.
అలాంటి పేద రైతుల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం రకరకాల కంపెనీల పేరుతో భూములు పుంజుకోవడం ఆ గ్రామ రైతులందరూ ఖండిస్తున్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే భూసేకరణ ఆపేయాలని డిమాండ్ చేశారు. మా ప్రాణాలు అడ్డుపెట్టైనా మా భూములను కాపాడుకుంటాం. కానీ ప్రభుత్వానికి ఇచ్చేది లేదని ఆ గ్రామస్తులు, రైతులు తేల్చి చెప్తారు. ఈ ఉద్యమంలో పార్టీలకతీతంగా కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కృషి

**-వీర బొమ్మల శ్రీనివాస్ గుప్తా**
**-స్వాతంత్ర సమరయోధులు**
**-ఆమరణ నిరాహార దీక్ష**
**-ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు ఘనంగా జయంతి వేడుకలు**



యాచారం సూర్య న్యూస్ ( మార్చి 16):. అమరజీవి పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా,పడమటి పల్లి 1901 సం. లో జన్మించారు. ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు వీర బొమ్మల శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో 120 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ... స్వాతంత్రం రాకముందు ఆంధ్ర రాష్ట్రం మద్రాస్ లో కలిసి ఉండేది. భారతదేశ ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ తెలుగు రాష్ట్రాలు కలిసుండాలని వాగ్దానం చేశారు. నెహ్రూ తెలుగు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేకపోగా, 1952లో అక్టోబర్ 19న ఆమరణ నిరాహార దీక్ష పొట్టి శ్రీరాములు ప్రారంభించారు. సుమారు 58 రోజులు ఉపవాసం దీక్ష చేయడం వల్ల తెలుగు రాష్ట్రాలను ఏర్పాటు చేయడం కోసం కృషి చేశారు. అప్పటి 1953 అక్టోబర్ 1న మద్రాస్ రాష్ట్రంలో తెలుగు 11 జిల్లాలు తో కర్నూల్ రాజధానిగా కొత్త రాష్ట్రం ఉండేది. పొట్టి శ్రీరాములు నిరాహార దీక్ష చేయడం వలన తెలుగు రాష్ట్రాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరించింది. ఆయన స్వాతంత్ర ఉద్యమ నాయకుడు, గాంధీజీ చేపట్టిన సత్య గ్రహం, అహింస, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. ఆయన దళితుల అభ్యున్నతి కోసం కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన తెలుగు రాష్ట్రాలకు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు విషం శెట్టి సంతోష్ గుప్తా, సురేందర్ గుప్తా, గుద్దేటి ప్రవీణ్ కుమార్ గుప్తా, వీరబొమ్మల మనోహర్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# లీడింగ్ ఎలక్ట్రానిక్ కంపెనీ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 15
ఇబ్రహీంపట్నం మండల పరిది ,లోని ఎలిమినేడు గ్రామం లో లీడింగ్ ఎలక్ట్రానిక్ కంపెనీ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎలిమినేడు గ్రామపంచాయతీ వద్ద ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.దీనికి మహిళలు 18 నుండి 33 సంవత్సరాల వరకు కలిగి ఉండాలని తెలిపారు ఈ జాబ్ మేళాకు విద్యార్హత టెన్త్ ఇంటర్ డిగ్రీ ,ఫెయిల్ అయిన వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229
సోమవారం 17 మార్చి 2025

# విష్వక్సేన్ నివాసంలో చోరీ!

విశ్వక్ సోదరి గదిలోని బంగారు అభరణాలు చోరీ
విశ్వక్ తండ్రి కరాటే రాజు ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు
సోషల్ మీడియాలో చోరీ వార్త వైరల్

టాలీవుడ్ హీరో విశ్వక్ సేన్ నివాసంలో భారీ చోరీ జరిగింది. ఓ దొంగ ఇంట్లోకి ప్రవేశించి రెండు డైమండ్ రింగ్ లు సహా రూ.2.20 లక్షల విలువైన అభరణాలు అపహరించాడు. ప్రస్తుతం ఈ వార్త సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

ఫిలింనగర్ రోడ్డు నెంబర్ 8లోని విశ్వక్ నివాసంలో చోరీ జరగ్గా, ఆయన తండ్రి కరాటే రాజు ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. విశ్వక్ కుటుంబం అంతా ఒకే నివాసంలో ఉంటుండగా, అతని సోదరి వన్మయ బెడ్ రూమ్ మూడో అంతస్తులో ఉంటుంది. ఆదివారం వేకువజామున తన గదిలోని వస్తువులు చిందరవందరగా పడి ఉండటం గమనించిన వన్మయ అనుమానం వచ్చి బీరువా తనిఖీ చేయగా, అందులో ఉండాల్సిన నగలు కనిపించలేదు. దీంతో చోరీ జరిగినట్లు గుర్తించారు.

విశ్వక్ తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వేలిముద్రలు సేకరించారు. ఆ ఇంటి సమీపంలోని సీసీ టీవీ కెమెరాల ఫుటేజీని పరిశీలించారు. వేకువజామున ఓ వ్యక్తి బైక్‌పై వచ్చి విశ్వక్ ఇంట్లోకి ప్రవేశించినట్లు రికార్డు అయింది. ఆ దొంగ కేవలం 20 నిమిషాల్లోనే చోరీ పూర్తి చేసి అక్కడి నుంచి పరారైనట్లు పోలీసులు గుర్తించారు. చోరీ జరిగిన తీరును పరిశీలించిన పోలీసులు .. ఇది బాగా తెలిసిన వ్యక్తి పని అయి ఉండవచ్చని అనుమానిస్తున్నారు.



## మార్చి 27న ప్రేక్షకుల ముందుకు వస్తున్న మోహన్ లాల్ ఎల్2ఈ: ఎంపురాన్

- మోహన్ లాల్ ప్రధాన పాత్రలో ఎల్2ఈ: ఎంపురాన్
- పవర్ ఫుల్ రోల్ లో మలయాళ సూపర్ స్టార్
-భారత్ లో తొలి ఆట 6 గంటలకు ప్రారంభం



మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్, పృథ్వీరాజ్ సుకుమారన్ కలయికలో వస్తున్న భారీ చిత్రం %ూ2జు%: ఎంపురాన్ మార్చి 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ చిత్రాన్ని పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇది 2019లో వచ్చిన బ్లాక్ బస్టర్ లూసిఫర్ చిత్రానికి సీక్వెల్.
తాజాగా : ఎంపురాన్ చిత్రం విడుదలకు సంబంధించి మేకర్స్ కీలక అప్ డేట్ ఇచ్చారు. ఈ సినిమా తొలి ఆట భారత కాలమానం ప్రకారం మార్చి 27 ఉదయం 6:00 గంటలకు ప్రారంభమవుతుంది. మిగిలిన చోట్ల ఆయా దేశాల కాలమానం ప్రకారం ప్రదర్శనలు ప్రారంభమవుతాయని వివరించారు.
మురళి గోపి ఈ చిత్రానికి కథను అందించారు. లైకా ప్రొడక్షన్స్, ఆశీర్వాద్ సినిమాస్ మరియు శ్రీ గోకులం మూవీస్ బ్యానర్లపై సుబాస్కరన్, ఆంటోని పెరుంబావూర్, గోకులం గోపాలన్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు.
ఖురేషి-అబ్రామ్ అలియాస్ స్టీఫెన్ నెదుంపల్లిగా మోహన్ లాల్ నటిస్తుండగా, పృథ్వీరాజ్ సుకుమారన్, టొవినో థామస్, మంజు వారియర్, ఇంద్రజిత్ సుకుమారన్, సూరజ్ వెంజరమూడు, సానియా అయ్యప్పన్, సాయికుమార్, బైజు సంతోష్, ఫాజిల్, సచిన్ ఖేడేకర్, నైలా ఉషా, గిజు జాన్, నందు, శివాజీ గురువాయూర్, మణికుట్టన్, అనీష్ జి. మీనన్, శివద, అలెక్స్ ఓ'నెల్, ఎరిక్ ఎబౌనీ, మిఖాయిల్ నోవికోవ్, కార్తికేయ దేవ్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. గేమ్ ఆఫ్ థ్రోన్స్ నటుడు జెరోమ్ ఫ్లైన్ ఈ చిత్రం ద్వారా భారతీయ తెరకు పరిచయం కానున్నారు. ఈ సినిమా చిత్రీకరణ 2023 అక్టోబర్ 5న ఫరీదాబాద్‌లో ప్రారంభమైంది. ఆ తర్వాత సిమ్లా, లేహ్, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్, చెన్నై, గుజరాత్, హైదరాబాద్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ముంబై, కేరళలో కూడా చిత్రీకరణ జరిపారు. ఈ సినిమాను 1:2.8 యాస్పెక్ట్ రేషియోలో చిత్రీకరించారు. రిపబ్లిక్ డే సందర్భంగా జనవరి 26న కొచ్చిలో టీజర్ విడుదల కార్యక్రమాన్ని నిర్వహించి సినిమా ప్రమోషన్ ప్రారంభించారు. ఫిబ్రవరి 9 నుంచి ఒక్కొక్క పాత్రను పరిచయం చేస్తూ పోస్టర్‌లను విడుదల చేశారు. దీంతో పాటు, ఒక్కో పాత్ర గురించి 2-3 నిమిషాల వీడియోలను విడుదల చేశారు. ఫిబ్రవరి 26న మోహన్ లాల్ ఫస్ట్ లుక్ పోస్టర్‌తో ఈ ప్రమోషన్ ముగిసింది.

## పుష్ప ర్యాంపేజ్ వచ్చేది ఎప్పుడంటే..



అల్లు అర్జున్ సుకుమార్ కాంబినేషన్‌లో వచ్చిన సూపర్‌హిట్ చిత్రం 'పుష్ప'. దీనికి సీక్వెల్‌గా గతేడాది పుష్ప-2 కూడా వచ్చి హిట్ అయింది. పుష్ప -3 గురించి నిర్మాత రవి శంకర్ అప్డేట్ ఇచ్చారు
అల్లు అర్జున్ సుకుమార్ కాంబినేషన్‌లో వచ్చిన సూపర్‌హిట్ చిత్రం 'పుష్ప'. దీనికి సీక్వెల్‌గా గతేడాది పుష్ప-2 కూడా వచ్చి హిట్ అయింది. దీనికి మరో సీక్వెల్‌గా పార్ట్ -3 ఉంటుందని ఇప్పటికే చిత్ర బృందం ప్రకటించింది. ఈ నేపథ్యంలోనే పార్ట్- 3 రిలీజ్ ఎప్పుడుంటుందనే విషయాన్ని తాజాగా మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాత రవిశంకర్ వెల్లడించారు. 'రాబిన్‌హుడ్' ప్రమోషన్స్‌లో భాగంగా విజయవాడ వెళ్లిన ఆయన 'పుష్ప' సీక్వెల్ గురించి మాట్లాడారు. 2028లో 'పుష్ప 3'ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనుకుంటున్నట్లు తెలిపారు. అల్లు అర్జున్ ప్రస్తుతం తన తదుపరి ప్రాజెక్ట్‌కు సంబంధించిన పనుల్లో బిజీగా ఉన్నారని చెప్పారు. 'పుష్ప' ఫ్రాంచైజీలో భాగంగా 2021లో 'పుష్ప ది రైజ్' తెరకెక్కింది. దీనికి కొనసాగింపుగా పుష్ప-2 వచ్చింది. ఫహాద్ ఫాజిల్, అనసూయ, సునీల్, జగపతి బాబు కీలక పాత్రలు పోషించారు. ఇప్పుడు పుష్ప 3: ది ర్యాంపేజ్' రూపొందనున్నట్లు ఇప్పటికే టీమ్ ప్రకటించింది.

## పొలిటికల్ ఎంట్రీ గురించి ప్రశ్నిస్తే నితిన్ రిప్లయ్ ఇదే!

ఈ నెల 28న నితిన్ 'రాబిన్ హుడ్' సినిమా విడుదల
విజయవాడలో సందడి చేసిన చిత్ర బృందం
పొలిటికల్ ఎంట్రీపై సమాధానమిచ్చిన నితిన్



టాలీవుడ్ హీరో నితిన్ నటించిన రాబిన్ హుడ్ మూవీ ఈ నెల 28న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. వెంకి కుడుముల దర్శకత్వంలో వస్తున్న ఈ మూవీలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. క్రికెటర్ డేవిడ్ వార్నర్ ఈ మూవీలో ఓ ముఖ్య పాత్రలో ప్రేక్షకులకు కనువిందు చేయనున్నారు. సినిమా ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆదివారం చిత్ర బృందం విజయవాడలో సందడి చేసింది. ఈ సందర్భంలో హీరో నితిన్ మీడియాతో పలు అంశాలపై మాట్లాడారు. ఈ క్రమంలో రాజకీయాల్లోకి వచ్చే ఆలోచన ఏమైనా ఉందా అని ఓ మీడియా ప్రతినిధి ప్రశ్నించగా..పాలిటిక్స్‌లోకి వచ్చే ఆలోచన లేదు, సినిమాల్లో హాపీగా ఉన్నానని నితిన్ స్పష్టం చేశారు. ఇటు తెలుగు, తమిళ సినీ ఇండస్ట్రీల నుంచి పలువురు సినీనటులు రాజకీయాల్లోనూ రాణిస్తున్న నేపథ్యంలో నితిన్‌ను ఓ మీడియా ప్రశ్నించగా, దానిపై స్పందించారు. సినిమాల్లో హాపీగా ఉన్నానని వెల్లడించారు. పాలిటిక్స్ లోకి వచ్చే ఆలోచన లేదని తెలియజేశారు.

## ఆమెను 'అమ్మ' అనే పిలుస్తాను: నందమూరి కల్యాణ్ రామ్




కల్యాణ్ రామ్, విజయశాంతి కాంబోలో అర్జున్ సన్నాఫ్ వైజయంతి
నూతన దర్శకుడు ప్రదీప్ డైరెక్షన్ లో చిత్రం
ఈ సినిమాతో విజయశాంతితో తన అనుబంధం బలపడిందన్న కల్యాణ్ రామ్

నందమూరి కళ్యాణ్ రామ్, విజయశాంతి కలిసి నటించిన చిత్రం 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా కళ్యాణ్ రామ్... విజయశాంతి గురించి మాట్లాడుతూ ఆమెను 'అమ్మ' అని పిలుస్తానని, ఈ సినిమాతో తమ మధ్య అనుబంధం మరింత బలపడిందని అన్నారు. కళ్యాణ్ రామ్ మాట్లాడుతూ తల్లీకొడుకుల మధ్య ప్రేమ, అనుబంధాల గురించి ఈ సినిమాలో చూపించామని తెలిపారు. దర్శకుడు ప్రదీప్ ఈ కథ చెప్పినప్పుడు విజయశాంతి గారినే ఆ పాత్రలో ఊహించుకున్నానని ఆయన అన్నారు. కర్తవ్యం సినిమాలోని వైజయంతి పాత్రకు కొడుకు ఉంటే ఎలా ఉంటుందనే ఆలోచనతో ఈ సినిమా కథను రూపొందించామని కళ్యాణ్ రామ్ వెల్లడించారు. విజయశాంతి ఈ సినిమాకు ప్రధాన బలం అని, ఆమె పోరాట సన్నివేశాల్లో అద్భుతంగా నటించారని కొనియాడారు. విజయశాంతి మాట్లాడుతూ కళ్యాణ్ రామ్ కొత్త దర్శకులను ప్రోత్సహిస్తారని, ఈ సినిమా విడుదల తర్వాత దర్శకుడు ప్రదీప్‌కు మరిన్ని అవకాశాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కళ్యాణ్ రామ్ ఎక్కడా రాజీ పడకుండా ఈ చిత్రంలో నటించారని ఆమె ప్రశంసించారు. రాజకీయాల్లో ఉన్న విజయశాంతి 'సరిలేరు నీకెవ్వరు' సినిమాతో రీఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ చిత్రం తర్వాత ఆమె 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'లో నటించారు. ఈ సినిమా టీజర్ సోమవారం ఉదయం విడుదల కానుంది.

## ఆసుపత్రి బెడ్ పై ఉన్న ఫొటోతో సమంత ఇన్ స్టా పోస్ట్

సమంతకు ఏమైందని అభిమానుల్లో ఆందోళన
మయోసైటిస్ తో బాధపడుతున్న హీరోయిన్
నెట్టింట వైరల్‌గా మారిన సమంత పోస్ట్



టాలీవుడ్ లో ప్రముఖ హీరోయిన్ సమంత తాజాగా చేసిన ఇన్ స్టా పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఈ పోస్టుకు జత చేసిన ఫొటోను చూసి ఆమె అభిమానులు ఆందోళన చెందుతున్నారు. ఆసుపత్రి బెడ్ పై సమంత పడుకుని ఉండగా ఆమె చేతికి సెలైన్ ఎక్కిస్తుండడం ఈ ఫొటోలో స్పష్టంగా కనిపిస్తోంది. దీంతో సమంతకు మళ్లీ ఏమైంది, ఆమె అరోగ్యం ఇప్పుడు ఎలా ఉందని అభిమానులు టెన్షన్ పడుతున్నారు. సమంత కొంతకాలంగా మయోసైటిస్ తో బాధపడుతున్న విషయం తెలిసిందే.
అనారోగ్యం నుంచి కోలుకున్నాక 'సిటాడెల్: హనీ బన్నీ' సిరీస్‌తో సమంత అభిమానుల ముందుకు వచ్చింది. ప్రస్తుతం 'రక్త బ్రహ్మాండ్' సినిమాలో నటిస్తున్న సమంత.. 'మా ఇంటి బంగారం' అనే సినిమాకు నిర్మాతగా వ్యవహరిస్తోంది. అందులో కీలక పాత్రలో నటిస్తోంది. ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పేరుతో తొలి ప్రాజెక్టు 'శుభం' షూటింగ్ ను ప్రారంభించింది. అయితే, తాజాగా సమంత ఆసుపత్రిలో ఉన్న ఫొటోలను ఆమె స్వయంగా ఇన్ స్టాలో పోస్ట్ చేసింది. దీంతో ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది.

## నాగార్జున వందవ చిత్రానికి కసరత్తులు..



చిరంజీవి, బాలకృష్ణ వంద సినిమాల మైల్‌స్టోన్ దాటి చాలా కాలమైంది. ఇప్పుడు నాగార్జున వంతు వచ్చింది. నాగ్ సెంచరీకి అతి దగ్గరలో ఉన్నారు. ఆయన తన వందో సినిమాని ప్రత్యేకంగా డిజైన్ చేయాలనుకొంటున్నారు. ప్రస్తుతం కూలీ, కుబేర చిత్రాల్లో నటిస్తున్నారు. ఈ సినిమాలతో ఆయన మళ్లీ ఫామ్ లోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇదే జోష్‌తో తన వందో సినిమాకు శ్రీకారం చుట్టా?న్ని?విస్తున్నారు. టాలీవుడ్‌లోని ఓ ప్రముఖ నిర్మాత నాగార్జున కోసం కథలు వినే పనిలో ఉన్నారు. కే.ఏ.కార్తిక్ అనే ఓ తమిళ దర్శకుడు ఇటీవల ఓ కథ వినిపించినట్టు తెలిసింది. ఆ కథ కింగ్ నాగ్‌కి బాగా నచ్చిందట. అన్నీ కుదిరితే నాగార్జున చేసే వందో చిత్రం ఇదే కావచ్చని సమాచారం. కార్తీక్ తమిళంలో 'నితమ్ వరు వానమ్' చిత్రానికి దర్శకత్వం వహించారు. క్లాస్ టచ్‌తో సాగే కథ ఇది. అయితే నాగార్జున కోసం మాత్రం పూర్తి స్థాయి కమర్షియల్ కథని ఎంచుకొన్నారని సమాచారం. వందో సినిమా కాబట్టి, ఓ స్టార్ డైరెక్టర్ ఉంటే బాగుంటుందన్నది అక్కినేని ఫ్యాన్స్ ఆలోచన. కానీ నాగ్ ఎప్పుడూ కొత్తతరాన్ని ప్రొత్సహిస్తుంటారు. కథ నచ్చితే దర్శకుడు కొత్త, పాత అనేది ఆలోచించరు. ఈ సారి కూడా అదే లెక్కల్లో ఈ సినిమాని పట్టాలెక్కిస్తున్నారని తెలుస్తోంది. 'కుబేర', 'కూలీ' చిత్రాల తర్వాత ఈ సినిమా ఉంటుందని టాక్.